క్లుప్తంగా

5న శోభాయాత్ర

కాశీబుగ్గ: అన్నమయ్య 521వ వర్ధంతి సందర్భంగా ఈ నెల ఐదో తేదీన పలాస సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించనున్నారు. ఈ మేరకు నిర్వాహక ప్రతినిధి మల్లా రామేశ్వరరావు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. అన్నమయ్య హరిశర ణాగతి సమాఖ్య పలాస వ్యవస్థాపకులు, కన్వీనర్ వైశ్యరాజు రఘురామరాజు ఆధ్వర్యంలో కార్యక్రమం జరుగుతోందన్నారు.

రివర్‌బండ్ నిర్మాణం

ఇచ్ఛాపురం: పురపాలక సంఘం పరిధిలో వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి తలెత్తకుండా ఉండేందుకు బాహుదానదిలో రివర్‌బండ్ నిర్మాణం పనులు ప్రారంభించామని మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్ తెలిపారు. బాహుదానదిలో జరుగుతున్న రివర్‌బండ్ నిర్మాణ పనులను బుధవారం పరిశీలించారు. పనులను వెంటనే పూర్తిచేయాలని సిబ్బందికి సూచించారు. ఏఈ కామేష్ ఉన్నారు.

క్రమశిక్షణకు మారుపేరు ఎన్‌సీసీ

- 14వ బెటాలియన్ అధికారి ప్రసూన్ కుమార్ పండా



సూన్ కుమార్ పండాను సన్మానిస్తున్న యాజమాన్య ప్రతినిధులు

టెక్కలి: విద్యార్థి దశ నుంచి క్రమశిక్షణకు మారుపేరు ఎన్‌సీసీ అని 14వ ఆంధ్రా బెటాలియన్ జిల్లా కమాండ్ అధికారి ప్రసూన్ కుమార్ పండా అన్నారు. టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం నిర్వహించిన 2022–23 ఎన్‌సీసీ బ్యాచ్ వీడ్కోలు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ఎన్‌సీసీ 'సీ'సర్టిఫికెట్ ఉన్న వారు ఎటువంటి రాత పరీక్షలు రాయకుండానే డిఫెన్స్ సర్వీసుల్లో నేరుగా ఇంటర్వ్యూలకు హాజరు కావచ్చునని వివరించారు. ప్రతీ విద్యార్థి ఎన్‌సీసీలో చేరాలని సూచించారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ విశిష్టతను తెలియజేశారు. అనంతరం ప్రసూన్‌కుమార్ పండాను కళాశాల యాజమాన్యం సన్మానించి గౌరవించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు, సుబేదార్ మేజర్ సుభాష్ చంద్, ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డీన్ డి.విష్ణుమూర్తి, హవల్దార్ రవికుమార్, కళాశాల ఎన్‌సీసీ అధికారి టి.మురళీమోహన్‌రావు, ఇన్‌స్ట్రక్టర్ ఎస్.భుజంగరావు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

సోంపేట: అగ్ని ప్రమాదంలో టీ దుకాణాన్ని కోల్పోయిన బారువ మేజర్ పంచాయతీకి చెందిన బుట్టో కృష్ణ చౌదరి కుటుంబాన్ని ఆదుకుంటామని మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అన్నారు. కాలిపోయిన దుకాణాన్ని బుధవారం పరిశీలించారు. ఎంపీపీ నిమ్మన దాస్, మండల పార్టీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ ఉన్నారు.

జడ్జి భవన నిర్మాణానికి శంకుస్థాపన

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి కోర్టు ఆవరణలో ఒకకోటి రూపాయలతో నిర్మించనున్న జడ్జి నివాస భవనానికి (క్వార్టర్స్) జూనియర్ సివిల్ జడ్జి బి.ఎం.ఆర్.ప్రసన్నలత బుధవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు లఖినేని శ్రీనివాసులు, ఏజీపీ ఎస్.తిరుపతి, ఆర్అండ్‌బీ డీఈ ప్రభాకర్‌రావు, విద్యుత్‌శాఖ ఏఈ బి.వి.సురేష్, సివిల్ సప్లయ్ డీటీ కె.రాము, ఏపీపీ డి.హరిప్రియ, సూపరింటెండెంట్ వెంకటరావు, న్యాయవాదులు ఉప్పాడ తిరుమలరావు, కె.వెంకటరావు, బి.ధర్మారావు, పల్లి వాసుదేవరావు, వి.అప్పలనాయుడు పాల్గొన్నారు.

నింభాషిణి అమ్మవారికి పూజలు

సోంపేట: సోంపేట పట్టణ దేవత నింభాషిణి అమ్మవారి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిగాయి. వేదపండితులు బంకుపల్లి సురేశ్ శర్మ పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. దేవాలయం ఆవరణలో అన్న ప్రసాద వితరణ, శీతలపానియాలను అందజేశారు.

రెండు చలివేంద్రాలు ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కమిషనర్ రమేష్

ఇచ్ఛాపురం: వేసవి నేపథ్యంలో ఎవరూ తాగు నీటికి ఇబ్బంది పడకుండా పురపాలకసంఘం పరిధిలో రెండు చలి వేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. పురపాలక సంఘం కార్యాలయం సమీపంలో, దినవారీ బజారు కూడలి వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాలను మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్ బుధవారం ప్రారంభించారు. వేసవి ముగిసే వరకు వీటిని కొనసాగిస్తామని కమిషనర్ చెప్పారు.

నిత్యాన్నదానం ప్రారంభం

కాశీబుగ్గ: పలాస రైల్వేస్టేషన్ రోడ్డు రామాలయం కాంప్లెక్స్‌లో పేదలకు బుధవారం అన్నదానం చేశారు. రామాలయ కాంపెక్సులో ఉన్నటువంటి షిర్డీసాయిబాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిత్యాన్నదానం చేస్తున్నారు. ఉదయం 11 గంటలకు హాజరైన వారికి ఈ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆలయ మేనేజర్ సాంబమూర్తి తెలిపారు.

పింఛన్ కోసం పాట్లు!

ప్రతి నెల ఒకటో తేదీ తెల్లవారుజామునే వలంటీర్ వచ్చి..తలుపుతట్టి చేతికి అందించిన పింఛన్ కోసం ఈసారి లబ్ధిదారులు నిరీక్షించాల్సి వచ్చింది. టీడీపీ నాయకుల తీరుతో ఈసారి సచివాలయాలకు వెళ్లి పింఛన్లు తీసుకోవాలని ఎలక్షన్ కమిషన్ ఆదేశించింది. దీంతో మండుటెండలో అష్టకష్టాలుపడుతూ వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు బుధవారం సచివాలయబాట పట్టారు. అక్కడ పింఛన్ డబ్బుల కోసం వీరంతా నిరీక్షించాల్సి వచ్చింది. ఇంటి నుంచి అడుగు కదపకుండా పింఛన్ మొత్తాన్ని చేతికి అందించే వలంటీర్ల సేవలను దూరం చేయడం ఏమిటని పలువురు ప్రశ్నించారు. చంద్రబాబు నిర్వాకంతోనే ఈ కష్టాలు వచ్చాయని, ఫలితం అనుభవించకతప్పదని శాపనార్థాలు పెట్టారు. కాగా పింఛన్‌దారుల కోసం షామియానాలు, మంచినీటి సౌకర్యాన్ని ప్రభుత్వ అధికారులు కల్పించారు.



నందిగాం సచివాలయం వద్ద ఎదురుచూస్తున్న పింఛన్‌దారులు



ఇచ్ఛాపురం: కంద్రవార్డు సచివాలయం వద్ద రాత్రి ఏడు గంటల సమయంలో వేచిఉన్న లబ్ధిదారులు



టెక్కలి గ్రామ పంచాయతీ కార్యాలయ సచివాలయం వద్దకు ఉదయాన్నే చేరుకున్న లబ్ధిదారులు



టెక్కలి గ్రామ సచివాలయం-3 వద్ద పింఛన్ కోసం ఉదయం నుంచి పడిగాపులు కాస్తున్న లబ్ధిదారులు



సోంపేట సచివాలయం-2 వద్ద వృద్ధుల ఎదురుచూపులు



సంతబొమ్మాళి: నౌపడ సచివాలయంలో ఎదురుచూస్తున్న పింఛన్‌దారులు



కవిటి: జగతి సచివాలయం వద్ద వృద్ధుల పడిగాపులు



కోటబొమ్మాళి సచివాలయంలో నిరీక్షిస్తున్న పింఛన్ లబ్ధిదారులు

ఐదేళ్లు ఇంటి దగ్గరే పింఛన్ ఇచ్చారు



జగన్ బాబు దయ వలన ఐదేళ్లు మా ఇంటి దగ్గరకే వలంటీర్ వచ్చి పింఛన్ ఇచ్చారు. ఇప్పుడు సచివాలయం దగ్గర పింఛన్ ఇస్తారని చెప్పారు. పింఛన్ కోసం తెల్లవారినప్పటికీ పంచాయతీ ఆఫీస్‌కు వచ్చాను. ఇలా ఇబ్బందులు పెట్టకుండా మాకు పింఛన్ ఇవ్వండి.

–వాకాడ చిట్టిమ్మ, శంభానవీధి, టెక్కలి

ఎందుకు ఇబ్బంది పెడుతున్నారు



గత నెల వరకు మా ఇంటి దగ్గరకు వలంటీర్ వచ్చి పింఛన్ డబ్బులు ఇచ్చారు. ఇప్పుడు పింఛన్ కోసం సచివాలయం వద్దకు రమ్మన్నారు. నా రెండు కాళ్లు సక్రమంగా లేకపోవడంతో నడవలేని పరిస్థితిలో ఉన్న నాకు ఇలా ఇబ్బందులు పెట్టడం సరి కాదు.

–లక్ష్మి బారికి, దివ్యాంగురాలు, చేరీవీధి, టెక్కలి



వజ్రపుకొత్తూరు రూరల్: నువ్వలరేవు సచివాలయం వద్ద అవ్వాతాతల పడిగాపులు

సంక్షేమ ప్రభుత్వానికి చేదోడుగా ఉందాం

- ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ నాయకులు
- ప్రచారానికి అనూహ్య స్పందన

ఇచ్ఛాపురం రూరల్: సంక్షేమ ప్రభుత్వానికి చేదోడుగా ఉందామని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. గత ఐదేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని చూసి మే 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో 'ఫ్యాన్' గుర్తుపై ఓటు వేసి పార్టీ అభ్యులను అధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇచ్ఛాపురం, టెక్కలి, పలాస నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో పార్టీ శ్రేణులు బుధవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇచ్ఛాపురం మండలం హరిపురం, బోడ్డఖాళీ గ్రామాల్లో ఎంపీటీ బోర పుష్ప పార్టీ నాయకులతో కలిసి ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ తరఫున ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న పిరియా విజయ, పేరాడ తిలక్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు పాతిర్ల రాజశేఖరరెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఎన్.బాబూరావు, జేసీఎస్ కన్వీనర్ ఆశి పురుషోత్తమరెడ్డి, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడుదక్కత నూకయ్యరెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావురెడ్డి, సర్పంచ్ చల్లా విజయలక్ష్మి, తిప్పన కృష్ణారెడ్డి, చల్లా కృష్ణారెడ్డి, బతకల మోహన్ దాస్, సంతోష్ మండలా, పటాన శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఇసురు పరుశురాంరెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులను గెలిపించండి

కోటబొమ్మాళి: చిట్టివలస పంచాయతీ చవితిపేట, హరిశ్చంద్రపురం పంచాయతీ వింజాంపాడు గ్రామాల్లో నాయకులు ప్రచారం చేశారు. ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. నాయకులు దుబ్బ వెంకటరమణారావు, మండల పార్టీ కన్వీనర్ నూక సత్యరాజు, వైస్ ఎంపీపీ, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రోణంకి మల్లేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళీధర్, కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందరరాజు, స్థానిక సర్పంచ్‌లు గురువెల్లి కేశవరావు, ఎస్.వి.రమణ, ఎంపీటీసీ సభ్యులు వాన అసిరినాయుడు, బొడ్డు అప్పన్న, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జి.నాగభూషణరావు ఉన్నారు.

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ 15 వార్డు దానంపేటలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి తదితరులు ప్రచారం చేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఉలాల భారతి దివ్య, చాత్తాద శ్రీవైష్ణవ డైరెక్టర్ రాంజీ, వార్డు కౌన్సిలర్లు పిలక ఈశ్వరి, సుగ్గు ప్రేమ్‌కుమార్, మధుమూర్తి, సీహెచ్ జగన్నాయకులు, పట్టణ పార్టీ అధ్యక్షుడు ప్రకాశరావుపట్నాయక్, జేసీఎస్ అధ్యక్షుడు సాలిన డిల్లి, నాయకులు పిలక సంతు, దక్కత లోకనాథం, బుడ్డెపు త్రినాథ్ తదితరులున్నారు.

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ 10, 14 వార్డుల్లో ఇచ్ఛాపురం నియోజకవర్గ పార్టీ అభ్యర్థి పిరియా విజయ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తనతోపాటు ఎంపీ అభ్యర్థికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, చాత్తాద శ్రీవైష్ణవ డైరెక్టర్ రాంజీ, వార్డు కౌన్సిలర్లు పిలక ఈశ్వరి, సుగ్గు ప్రేమ్‌కుమార్, మధుమూర్తి, పి.తేజేశ్వరరావు, సీహెచ్ జగన్నాయకులు, పట్టణ అధ్యక్షులు ప్రకాశరావు పట్నాయక్ పాల్గొన్నారు.

సంతబొమ్మాళి: తాళ్లవలస గ్రామంలో నాయకులు ప్రచారం చేపట్టారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు దువ్వాడ శ్రీనివాస్, పేరాడ తిలక్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి, ఎంపీపీ మేరుగు రాజేశ్వరి, పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, స్థానిక సర్పంచ్ గున్న జానకమ్మ, ఎంపీటీసీ సభ్యుడు వాడరేవు జగది, మండల పార్టీ అధ్యక్షుడు కోత సతీష్, నాయకులు ఎస్.రామిరెడ్డి, పి.రవికుమార్‌రెడ్డి, ఎం.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: పల్లివూరు, దుక్కవానిపేట, నూకలవానిపేట గ్రామాల్లో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నాయకులు చేపట్టారు. ఎమ్మెల్యేగా డాక్టర్ సీదిరి అప్పలరాజును గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ క్లస్టర్ ఇన్‌చార్జి మద్దిల హరినారాయణ, నాయకులు ఎం.భాస్కరరావు, గొరకల రామరావు, వైస్ ఎంపీపీ వంక రాజు, డాక్టర్ దున్న కృష్ణారావు, సూరాడ గురుప్రసాద్, ఉప్పాడ ఉపేంద్ర పాల్గొన్నారు.

కాశీబుగ్గ: మున్సిపాలిటీ 11వ వార్డు పరిధిలో నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. మంత్రి సీదిరి అప్పలరాజును గెలిపించాలని అభ్యర్థించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బోర కృష్ణారావు, వార్డు కౌన్సిలర్, పార్టీ విప్ దుర్గాశంకర్ పండా, పార్టీ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు బెల్లాల శ్రీనివాసరావు, సీహెచ్‌సీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్, పట్టణ అధికార ప్రతినిధి గుజ్జు జోగారావు, మూడో వార్డు కౌన్సిలర్ సవర సోమేశ్వరరావు తదితరులున్నారు.

పలాస: గరుడఖండి పంచాయతీలో నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టిబాబు, సర్పంచ్ బొత్స రాజేశ్వరి, జి.మోహనరావు ఉన్నారు.

టెక్కలి: గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతీ కుటుంబానికి సంక్షేమాన్ని అందజేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే మళ్లీ గెలిపించాలని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ కోరారు. మేజర్ పంచాయతీ పరిధి వంశధార కాలనీ, వెంకటేశ్వర కాలనీ, శ్రీనివాసానగర్ తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనతో పాటు ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతీ ఇంటి వద్ద దువ్వాడకు మంగళ హారతులతో ఆత్మీయంగా స్వాగతం పలికారు. పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజు, సర్పంచ్ జి.సుజాత, ఎంపీటీసీ సభ్యులు కె.పార్వతి, పి.హేమలత, పార్టీ మండల అధ్యక్షుడు కె.అజయ్, పట్టణ అధ్యక్షుడు టి.కిరణ్, పీఏసీఎస్ చైర్‌పర్సన్ ఎస్.సత్యం, వైస్ ఎంపీపీలు పి.రమేష్, ఎం.కిషోర్, జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, నాయకులు చింతాడ గణపతి, పి.చంటి, బి.తులసీరావు, ఎన్.సాబతో, వి.అశోక్, అనంతయ్య, ధవళ కృష్ణ, పి.వైకుంఠరావు, ఆదినారాయణరెడ్డి, పోలయ్య, రవికుమార్‌గాంధీ, గురివినాయుడు,డి.శ్రీను, యు.తమ్మయ్య, జగదీష్, ఆర్.కృష్ణారావు, బి.రాజు, వర్తక సంఘం అధ్యక్షుడు వి.గోవిందరాజు ఉన్నారు.

మందస: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటేయాలని కోరారు. పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. పాందూరు రంగారావు, ఉప సర్పంచ్ గుసిరి తాతయ్య, పాందూరు మన్మథరా వు, వల్లభ చంద్రశేఖరం, లోళ్ల జగన్నాథరావు, వల్ల భ అశోక్, పిన్నింటి అజిత్‌కుమార్, అంబోడి విష్ణు ఉన్నారు.



టెక్కలి: ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరుతున్న దువ్వాడ శ్రీనివాస్



ఇచ్ఛాపురం: ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి తదితరులు



కోటబొమ్మాళి: చవితిపేటలో ప్రచారం చేస్తున్న నాయకులు



కాశీబుగ్గ: ప్రచారంలో బోర కృష్ణారావు, శంకర్ పండా తదితరులు



ఇచ్ఛాపురం రూరల్: హరిపురంలో ప్రచారం చేస్తున్న నాయకులు



మందస: రాధాకృష్ణపురంలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ శ్రీరామ్మూర్తి



వజ్రపుకొత్తూరు: పల్లివూరులో ప్రచారం చేస్తున్న నాయకులు



పలాస: గరుడఖండిలో నాయకుల ప్రచారం



సంతబొమ్మాళి: ఎన్నికల ప్రచారంలో పార్టీ శ్రేణులు

చంద్రబాబు తీరుతోనే పింఛన్‌దారులకు కష్టాలు

మందస: చంద్రబాబు తీరుతోనే పింఛన్‌దారులు కష్టాలు ఎదుర్కొంటున్నారని గిరిజన నాయకులు ధ్వజమెత్తారు. మందస పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రతీ నెల ఒకటో తేదీన పింఛన్ అందుకునే వృద్ధులు, దివ్యాంగులు, మంచమ్మీద రోగుల పరిస్థితి నేడు చూస్తుంటే దారుణంగా ఉందన్నారు. తాళ్ల గురంటి, కొండలోగాం, కొంకడాపుట్టి తదితర సచివాలయాల పరిధిలో మూడు నుంచి ఎనిమిది కిలోమీటర్ల పరిధిలో కూడా గిరిజన గ్రామాలున్నాయన్నారు. ఆయా గ్రామాల గిరిజనులు పడే కష్టాలు వర్ణణాతీతమన్నారు. ప్రజలు కష్టాలు చంద్రబాబుకు అవసరం లేదని, కేవలం పదవీ వ్యామోహంతోనే కుయుక్తులు పన్నుతున్నారన్నారు. చంద్రబాబుకు మళ్లీ అవకాశమిస్తే ఇటువంటి కష్టాలు తప్పవన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు సవర చంద్రమ్మ, వైఎస్సార్‌సీపీ గిరిజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు సవర డొంబురు, టంగరాపుట్టి సర్పంచ్ సవర నవిత, గిరిజన నాయకులు సవర నీలకంఠం, సవర ఢిల్లేశ్వరరావు, సవర నందేశు, రాము, చిరంజీవి ఉన్నారు.



మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యురాలు చంద్రమ్మ

పార్టీ గెలుపునకు కృషిచేయాలి

- వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలి

సోంపేట: ఇచ్ఛాపురం నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పిరియా విజయ గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ పిలుపునిచ్చారు. బారువ మేజర్ పంచాయతీలో పార్టీ కార్యకర్తలు, నాయకులతో సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బారువ మేజర్ పంచాయతీలో అత్యధిక ఓట్లు పార్టీ అభ్యర్థలకు పడేలా చూడాలన్నారు.

పింఛన్‌దారులను కలిసిన సాయిరాజ్

సోంపేట సచివాలయం ప్రధాన రహదారి వద్ద పింఛన్‌దారులను సాయిరాజ్ కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గతంలో ఇంటికి తెచ్చి పింఛన్ ఇచ్చేవారిని.. ఇప్పుడు సచివాలయానికి రావడంతో ఇబ్బంది పడుతున్నామని వృద్ధులు, దివ్యాంగులు సాయిరాజ్‌కు చెప్పారు. ఎంపీపీ నిమ్మన దాస్, మండల పార్టీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, వైస్ ఎంపీపీ గురాల శ్రీను, సర్పంచ్‌లు తడక జోగారావు, యర్ర రజనీ, ఎంపీటీసీ సభ్యులు తామాడ పద్మావతి, మద్ది సునీత, పార్టీ నాయకులు అమర లోకనాథం, రాజేశ్వరరావు, మేరుగు తిరుపతిరెడ్డి ఉన్నారు.



మాట్లాడుతున్న సాయిరాజ్

మూకుమ్మడి రాజీనామాకు వలంటీర్ల నిర్ణయం

కంచిలి: జలంత్రకోట సచివాలయం పరిధిలో జలంత్రకోట, నువాగడ పంచాయతీలకు చెందిన 21 మంది వలంటీర్లు మూకుమ్మడి రాజీనామా చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు వీరంతా తమ ఉద్యోగాలకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించి, ఆయా లేఖలను స్థానిక సచివాలయంలో బుధవారం అందించారు. వీటిని మండల పరిషత్ కార్యాలయానికి ఇవ్వాలని అక్కడి ఉద్యోగులు సూచించడంతో, గురువారం వెళ్లి అక్కడ అందజేస్తామని వెల్లడించారు. ఇప్పటికే వీరంతా మేము సైతం జగనన్న కోసం సిద్ధం అంటూ వైఎస్సార్‌సీపీ నేతల వద్ద ప్రకటించారు. ఈ మేరకు వీరంతా స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు, వైస్ ఎంపీపీ భాగ్యవతి పండా, మాజీ సర్పంచ్ కొయిరా గౌడో, రమేష్ గౌడో, నాయకులు సుర్జిత్ గౌడోలతో కలిసి మేము సైతం జగనన్న కోసం సిద్ధం కరపత్రాలతో ఫొటోలకు దిగారు. వలంటీర్లు శీలా సుమిత్ర, జమున, సంతోషి పాత్రో, సునీత పట్నాయక్, డొక్కరి హేమరాజు, రుషి భుయ్యా తదితరులున్నారు.



కరపత్రాలు ప్రదర్శిస్తున్న రాజీనామా చేసిన వలంటీర్లు

వైఎస్సార్‌సీపీలో పలువురు చేరిక

సోంపేట: బారువ మేజర్ పంచాయతీకి చెందిన పలువురు మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ సమక్షంలో వైఎస్సార్‌సీపీ పార్టీలో బుధవారం చేరారు. బారువ కొత్తూరు గ్రామానికి చెందిన అమర లింగరాజు, వలశెట్టి ఎర్రన్న తదితర కుటుంబాలు పార్టీలో చేరగా.. వారికి సాయిరాజ్ కండువాలు వేసి ఆహ్వానించారు. పార్టీ గెలుపునకు కృషిచేయాలని కోరారు. ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, మండల పార్టీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, వైస్ ఎంపీపీ గురాల శ్రీను తదిరులు ఉన్నారు.



పార్టీలో చేరిన వారితో సాయిరాజ్

ఓటే వజ్రాయుధం

ఇచ్ఛాపురం రూరల్: మనందరి తలరాతను మార్చే ఓటు వజ్రాయుధంతో సమానమని, దాన్ని సద్వినియోగం చేసుకోవడం మనందరి కర్తవ్యమని సీసీ డి.లక్ష్మి అన్నారు. వైఎస్సార్ క్రాంతి పథం ఆధ్వర్యంలో తులసిగాం గ్రామంలో మహిళా సంఘాలతో కలసి ఓటుహక్కుపై అవగాహన కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు.